# అవధూతోపనిషత్తు

– డా. కరి పురుషోత్తమాచార్యులు

**ఉపోద్ఘాతము :**

ఈ ప్రపంచంలో పుట్టిన ప్రతిమనిషికీ తనకు మానవజన్మఎందుకు లభించిందో, ఎలా లభించిందో, ఏమిచేస్తే తనకు లభించిన సృష్టిలోనే దుర్లభమైన ఈ మానవజన్మ సార్థకతను పొందుతుందో తెలుసుకోవలసిన బాధ్యత ఉన్నది. ఆక్రమంలో అతను శాస్త్రములను తిరగవేయాలి. వేదములను చదవాలి. వేదాన్తగ్రంథములను, నారద పరాశర మొదలైన మహర్షులు రచించిన స్మృతులను చదవాలి. ఇవన్నీ చదవడం కష్టమైనప్పుడు పెద్దలు వాటికి సంబంధించిన విషయాలను గురించి ఉపన్యాసముల ద్వారా వివరించేటప్పుడు కనీసం విని తెలుసుకోవాలి. మనిషి కష్టాలకు దూరం కావాలంటే ఆ కష్టాలకు కారణమైన ప్రతిబన్ధకం ఏదో దాన్ని గుర్తించాలి. గుర్తించి దానినుండి విడివడి దూరంగా జరగాలి. ఇది ప్రతీజీవితంలోనూ సామాన్యంగా తెలుస్తున్న విషయము. వేదాన్తపరంగా ఆలోచిస్తే అసలు సంసారమే ఒక కష్టాల సముద్రమని వేదాంతులు అంటుంటారు. అటువంటి సంసారసాగరాన్ని దాటడానికి ఉపాయాలే ఆశ్రమధర్మాలు. ఆశ్రమాలు నాలుగురకాలు. 1. బ్రహ్మ చర్యాశ్రమం. 2. గృహస్థాశ్రమం 3. వానప్రస్థాశ్రమం 4. సన్యాసాశ్రమం. మనిషి పుట్టిన దగ్గరనుండి పోయేదాకా ఈ నాలుగు దశలను క్రమంగా శాస్త్రం చెప్పినట్టు గడిపినట్లైతే క్రమంగా సంసారదుఃఖ సాగరాన్ని దాటవచ్చనేది శాస్త్రకారుల ఉపదేశం. చివరిదైన సన్యాసాశ్రమం సంసారబంధాలనుండి మనిషిని దూరంచేసే ప్రక్రియ. వైరాగ్యమును పొందిన మనిషి సన్యాసాశ్రమం ద్వారా బంధాలకు దూరమై, తద్వారా కష్టాలకూ దూరమై, సమాజసేవ చేస్తూ, ప్రాణాయామం, ప్రత్యాహారము మొదలైన అష్టాంగయోగాభ్యాసం చేస్తూ వాటిలోని రహస్యాలను సమాజంలోని ఆశ్రితులకు బోధిస్తూ పరతత్వాన్ని తెలుసుకున్న అభ్యాసంతో, అనుభవంతో సాధనద్వారా

పరమాత్మసాయుజ్యాన్ని పొందడం సన్యాసాశ్రమలక్షణం. ఈ వైరాగ్యాన్ని పొంది సంసారచక్రానికి దూరంగా ఉన్నవారిలో సన్యాసులు, పరివ్రాజకులు, పరమహంసలు మొదలైన వారెందరో ఉన్నారు. ఆ వర్గాలలో అవధూత అనబడేవి కూడా ఒకటి. అవధూతలు కఠినమైన నియమాలకు లోబడి జీవిస్తూ పూజ్యులుగా గుర్తింపబడతారు. ఈ అవధూతోపనిషత్తులో అవధూతయొక్క లక్షణాలు, విధులు మొదలైన వివరాలు తెలుపబడుతున్నాయి.

**అవధూతలక్షణములు**

యజుర్వేదానికి చెందిన పలు ఉపనిషత్తులలో ఈ అవధూతోపనిషత్తు కూడా ఒకటి. ఇది ముప్పైరెండు మంత్రాలతో అతి చిన్నదిగా కనిపిస్తుంది. సాంస్కృతి అనే వ్యక్తి గురుదత్తాత్రేయుడినడగగా, స్వామిదత్తాత్రేయుడు అవధూతలక్షణములను సాంస్కృతికకు వివరించిన విషయం ఇందులో తెలుస్తుంది. **అక్షరత్వాద్వరేణ్యత్వాద్ధూత సంసారబన్ధనాత్, తత్వమస్యాది లక్ష్యత్వాదవధూత ఇతీర్యతే** అని అవధూతశబ్దానికి నిర్వచనం. వరసగా – అ.వ.ధూ.త అనే నాలుగు అక్షరాలు ఈ నిర్వచనం మీద ఆధారపడి ఉన్నాయి. అ– అక్షరత్వాత్ అక్షరం నాశము లేని అనగా, వ – వరేణ్యత్వాత్ అనగా, వరిష్ఠమైన శ్రేష్ఠమైన, ధూ – ధూతసంసార అనగా సంసారబంధాన్ని ఛేదించిన, త – తత్వమసి మొదలైన మహావాక్యాలు ఏవైతే ఉన్నాయో ఉపనిషత్తులలో చెప్పబడిన బ్రహ్మతత్వాలు, వాటిని తెలుసుకున్న మహాజ్ఞానులు ఎవరైతే ఉంటారో వారు అవధూత అని పిలవబడతారు.

**ఉత్తమగుణములు–ఉత్తమాంగములు**

యోగిపురుషుడైన అవధూత అన్నివిధములైన వర్ణవ్యవస్థలనూ దాటి, వాటికి అతీతుడై సర్వదా ఆత్మలో ఉంటూ, అనగా అశాశ్వతమైన శరీరంగురించి కాకుండా అక్షరము, శాశ్వతము అయిన ఆత్మను గురించిన అన్వేషణలో వేదాంతచింతన చేస్తూ గడపాలని భావము. వర్ణములకు అతీతుడు కావాలి. అనగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య,

శూద్రభేదం చేత తెలియబడుతున్న వర్ణముల గొప్పతనమును వాస్తవంగా సమభావంతో అర్థం చేసుకుని ఆదరణను కలిగి ఉండడం. మరియు బ్రహ్మచర్య–గృహస్థ–వానప్రస్థ – సన్యాసాశ్రమాల విధివిధానముల జ్ఞానాన్ని అనుభవాన్ని కలిగి, వాటిస్థాయిని దాటి, వాటిని విడిచి, అంతకంటే ఉత్తమస్థాయిని పొందినవాడు అవధూత కాగలడన్నది ఇక్కడి శ్లోకం యొక్క తాత్పర్యం. **యో విలంఘ్యాశ్రమాన్ వర్ణాన్, ఆత్మన్యేవ స్థితస్సదా**. అతివర్ణాశ్రమీ యోగీ **అవధూతస్సకథ్యతే**. ఉపనిషత్తులోని ఈ మంత్రం అవధూత యొక్క నైశ్చల్యాన్ని తెలియజేస్తుంది.

అంతేకాక అవధూత అనేవారు ఆపాదమస్తకమూ తమ శరీరమంతటా ఉత్తమగుణాలను నింపుకుని, వాటివలన వారు ఉత్తమాంగులుగా సమాజం చేత పూజింపబడుదురు. అనగా ఈ సమాజం వారిలోని ఉత్తమగుణాలను చూచి స్ఫూర్తి పొంది, అష్టాంగాది యోగవిద్యల సాధనద్వారా తమ శరీరాన్ని ఉత్తమగుణాలతో నిగ్రహించగలిగిన అవధూతల శరీరచ్ఛాయ తమను పునీతం చేయగలదన్న భావనను కలిగి ఉండడం. ఇక ఆ ఉత్తమగుణాలు ఏవి అంటే **తస్య ప్రియం శిరః కృత్వా మోదో దక్షిణపక్షతః ప్రమోద ఉత్తరః పక్షః ఆనందో గోష్పదాయతే** అని మంత్రం. దీని భావమేమిటంటే అవధూతయొక్క శిరస్సు ఉత్తమమైన బ్రహ్మతో పోల్చదగినది కావాలి. అనగా శిరోభాగంతో మనస్సు, వాక్కు, శ్రోత్రములు, నేత్రములు, శ్వసనేంద్రియమూ బ్రాహ్మపదార్థసాధనలో భాగంగా పరికరములు కావాలి. తద్వారా పరబ్రహ్మకు ప్రియం కావాలి. అవధూతయొక్క కుడిబాహువు మోదము, ఎడమ బాహువు ప్రమోదము, శరీరపు మధ్యభాగము ఆనందము కావాలి. ఈ మోద, ప్రమోద, ఆనందములనేవి మూడు ఆనందానికి పర్యాయశబ్దములు. అయితే వీటి అర్థములు వేరు. అనుమాన, పరోక్ష, ప్రత్యక్షములనే మూడు స్థాయిలలో ఆనందాన్ని అనుభవించడమే ఈ మూడు పదాలకూ అర్థం. సారం ఏమనగా రెండు చేతులు మరియు మిగిలిన శరీరభాగములద్వారానూ సత్కార్యములు చేయడంద్వారా కలిగే ఆనందానికి అవి

హేతుస్థానములు కావలనని భావము. అవధూత శరీరం గోవును పోలి ఉండాలని ఉపనిషత్తు తెలుపుతున్నది. ఎలా అనగా, ముందు చెప్పినట్టు అతని శిరస్సు గోపుచ్ఛంతో సమానమగుట, గోవులో పుచ్ఛభాగము బ్రహ్మస్థానము. అట్లే ప్రియ, మోద, ప్రమోద, ఆనందములు నాలుగూ గోవుపాదములతో సమానం. ఏతావతా గోవు అవధూత సమానంగా గుర్తించబడుతున్నారీ ఉపనిషత్తులో

**విచిత్రకర్మలు — విచిత్రహార్యము**

అవధూతల విషయంలో సామాన్యులు అపోహపడే అవకాశం ఉంటుంది. వారి చర్యలు అలా ఉంటాయి. కానీ పొరపాటున కూడ వారిని నిందించకూడదు. వాటిలో కొన్ని వారు స్వేచ్ఛగా, దిగంబరులుగానూ, తోచిన వస్త్రధారులుగానూ, అశ్వమేధం వంటి మహాయాగాలూ చేస్తారు. లేక అసలు యే యాగాలూ చేయకుండానూ ఉంటారు.

**ఉపసంహారం**

ఈ విధంగా అవధూతలచరిత్ర ఆశ్చర్యకరంగా ఉంటుంది. ఎలాగైతే సూర్యుడు తన కిరణములతో అన్నిరసములనూ సంగ్రహించి శుద్ధంగా ఉంటాడో, అగ్ని అన్నింటినీ భక్షించినా అపవిత్రుడు కాడో, అదేవిధంగా ఈ అవధూతకూడా విషయాదులతో సహ వాసం చేసినా, పాపపుణ్యములకు దూరంగా అవి అంటక పరిశుద్ధులుగానే ఉంటారు. ఇదీ. దత్తాత్రేయులవారు సాంస్కృతికి వివరించిన అవధూత లక్షణసంగ్రహమ్.

స్వస్తి

# అవధూతోపనిషత్

శ్లో. గౌణముఖ్యావధూతాలిహృదయాంబుజవర్తి యత్ ।
తత్త్రైపదం బ్రహ్మతత్త్వం స్వమాత్రమవశిష్యతే ॥

ఓం సహ నావవతు ॥ సహ నౌ భునక్తు ॥ సహ వీర్యం కరవావహై ॥
తేజస్వినావధీతమస్తు మా విద్విషావహై ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ అవధూతోపనిషత్ ప్రారంభః**

**హరిః ఓం**

అథ హ సాంకృతిర్భగవంతమవధూతం దత్తాత్రేయం
పరిసమేత్య పప్రచ్ఛ భగవన్కోఽవధూతస్య కా స్థితిః కిం
లక్ష్మ కిం సంసరణమితి। తం హోవాచ భగవో దత్తాత్రేయః
పరమకారుణికః ॥ అక్షరత్వాద్వరేణ్యత్వాద్ధుతసంసారబంధనాత్ ।
తత్త్వమస్యాదిలక్ష్యత్వాదవధూత ఇతీర్యతే ॥ ॥ 1 ॥

యో విలంఘ్యాశ్రమాన్వర్ణానాత్మన్యేవ స్థితః సదా ।
అతివర్ణాశ్రమీ యోగీ అవధూతః స కథ్యతే ॥ ॥ 2 ॥

తస్య ప్రియం శిరః కృత్వా మోదో దక్షిణపక్షకః ।
ప్రమోద ఉత్తరః పక్ష ఆనందో గోష్పదాయతే ॥ ॥ 3 ॥

గోపాలసదృశాం శీర్షే నాపి మధ్యే న చాప్యధః ।
బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠేతి పుచ్ఛాకారేణ కారయేత్ ॥ ॥ 4 ॥

ఏవం చతుష్పథం కృత్వా తే యాంతి పరమాం గతిం ।
న కర్మణా న ప్రజయా ధనేన త్యాగేనైకే అమృతత్వమానశుః ॥ ॥ 5 ॥

స్వైరం స్వైరవిహరణం తత్సంసరణం । సాంబరా వా దిగంబరా వా ।
న తేషాం ధర్మాధర్మౌ న మేధ్యామేధౌ ।
సదా సాంగ్రహణ్యేష్ట్యాశ్వమేధమంతయాగం యజతే ।
స మహామఖో మహాయోగః । కృత్స్నమేతచ్చిత్రం కర్మ ।
స్వైరం న విగాయేత్తన్మహావ్రతం । న స మూఢవల్లిప్యతే ।
యథా రవిః సర్వరసాన్ప్రభుంక్తే హుతాశనశ్చాపి హి సర్వభక్షః ।
తథైవ యోగీ విషయాన్ప్రభుంక్తే న లిప్యతే పుణ్యపాపైశ్చ శుద్ధః ॥ ॥ 6 ॥

ఆపూర్యమాణమచలప్రతిష్ఠం సముద్రమాపః ప్రవిశంతి యద్వత్ ।
తద్వత్కామా యం ప్రవిశంతి సర్వే స శాంతిమాప్నోతి న కామకామీ ॥ ॥ 7 ॥

న నిరోధో న చోత్పత్తిర్న బద్ధో న చ సాధకః ।
న ముముక్షుర్న వై ముక్త ఇత్యేషా పరమార్థతా ॥ ॥ 8 ॥

ఐహికాముష్మికవ్రాతసిద్ధై ముక్తేశ్చ సిద్ధయే ।
బహుకృత్యం పురా స్యాన్మే తత్సర్వమధునా కృతం ॥ ॥ 9 ॥

తదేవ కృతకృత్యత్వం ప్రతియోగిపురఃసరం ।
అనుసందధదేవాయమేవం తృప్యతి నిత్యశః ॥ ॥ 10 ॥

దుఃఖినోఽజ్ఞాః సంసరంతు కామం పుత్రాద్యపేక్షయా ।
పరమానందపూర్ణోఽహం సంసరామి కిమిచ్ఛయా ॥ ॥ 11 ॥

అనుతిష్ఠంతు కర్మాణి పరలోకయియాసవః ।
సర్వలోకాత్మకః కస్మాదనుతిష్ఠామి కిం కథం ॥ ॥ 12 ॥

వ్యాచక్షతాం తే శాస్త్రాణి వేదానధ్యాపయంతు వా ।
యేఽత్రాధికారిణో మే తు నాధికారోఽక్రియత్వతః ॥ ॥ 13 ॥

నిద్రాభిక్షే స్నానశౌచే నేచ్ఛామి న కరోమి చ ।
ద్రష్టారశ్చేత్కల్పయంతు కిం మే స్యాదన్యకల్పనాత్ ॥ ॥ 14 ॥

గుంజాపుంజాది దహ్యేత నాన్యారోపితవహ్నినా ।
నాన్యారోపితసంసారధర్మా నైవమహం భజే ॥ ॥ 15 ॥

శృణ్వంత్వజ్ఞాతతత్త్వాస్తే జానన్కస్మాంచ్ఛృణోమ్యహం ।
మన్యంతాం సంశయాపన్నా న మన్యేఽహమసంశయః ॥ ॥ 16 ॥

విపర్యస్తో నిదిధ్యాసే కిం ధ్యానమవిపర్యయే ।
దేహాత్మత్వవిపర్యాసం న కదాచిద్భజామ్యహం ॥ ॥ 17 ॥

అహం మనుష్య ఇత్యాదివ్యవహారో వినాప్యముం ।
విపర్యాసం చిరాభ్యస్తవాసనాతోఽవకల్పతే ॥ ॥ 18 ॥

ఆరబ్ధకర్మణి క్షీణే వ్యవహారో నివర్తతే ।
కర్మక్షయే త్వసౌ నైవ శామేద్ధ్యానసహస్రతః ॥ ॥ 19 ॥

విరలత్వం వ్యవహృతేరిష్టం చేద్ధ్యానమస్తు తే ।
బాధికర్మవ్యవహృతిం పశ్యంధ్యాయామ్యహం కుతః ॥ ॥ 20 ॥

విక్షేపో నాస్తి యస్మాన్మే న సమాధిస్తతో మమ ।
విక్షేపో వా సమాధిర్వా మనసః స్యాద్వికారిణః ।
నిత్యానుభవరూపస్య కో మేఽత్రానుభవః పృథక్ ॥ ॥ 21 ॥

కృతం కృత్యం ప్రాపణీయం ప్రాప్తమిత్యేవ నిత్యశః ।
వ్యవహారో లౌకికో వా శాస్త్రీయో వాన్యథాపి వా ।
మమాకర్తురలేపస్య యథారబ్ధం ప్రవర్తతాం ॥ ॥ 22 ॥

అథవా కృతకృత్యేఽపి లోకానుగ్రహకామ్యయా ।
శాస్త్రీయేణైవ మార్గేన వర్తేఽహం మమ కా క్షతిః ॥ ॥ 23 ॥

దేవార్చనస్నానశౌచభిక్షాదౌ వర్తతాం వపుః ।
తారం జపతు వాక్తద్వత్పఠత్వామ్నాయమస్తకం ॥ ॥ 24 ॥

విష్ణుం ధ్యాయతు ధీర్యద్వా బ్రహ్మానందే విలీయతాం ।
సాక్ష్యహం కించిదప్యత్ర న కుర్వే నాపి కారయే ॥ ॥ 25 ॥

కృతకృత్యతయా తృప్తః ప్రాప్తప్రాప్యతయా పునః ।
తృప్యన్నేవం స్వమనసా మన్యతేసౌ నిరంతరం ॥ ॥ 26 ॥

ధన్యోఽహం ధన్యోఽహం నిత్యం స్వాత్మానమంజసా వేద్మి ।
ధన్యోఽహం ధన్యోఽహం బ్రహ్మానందో విభాతి మే స్పష్టం ॥ ॥ 27 ॥

ధన్యోఽహం ధన్యోఽహం దుఃఖం సాంసారికం న వీక్షేఽద్య ।
ధన్యోఽహం ధన్యోఽహం స్వస్యాజ్ఞానం పలాయితం క్వాపి ॥ ॥ 28 ॥

ధన్యోఽహం ధన్యోఽహం కర్తవ్యం మే న విద్యతే కించిత్ ।
ధన్యోఽహం ధన్యోఽహం ప్రాప్తవ్యం సర్వమత్ర సంపన్నం ॥ ॥ 29 ॥

ధన్యోఽహం ధన్యోఽహం తృప్తేర్మే కోపమా భవేల్లోకే ।
ధన్యోఽహం ధన్యోఽహం ధన్యో ధన్యః పునః పునర్ధన్యః ॥ ॥ 30 ॥

అహో పుణ్యమహో పుణ్యం ఫలితం ఫలితం దృఢం ।
అస్య పుణ్యస్య సంపత్తేరహో వయమహో వయం ॥ ॥ 31 ॥

అహో జ్ఞానమహో జ్ఞానమహో సుఖమహో సుఖం ।
అహో శాస్త్రమహో శాస్త్రమహో గురురహో గురుః ॥ ॥ 32 ॥

ఇతి య ఇదమధీతే సోఽపి కృతకృత్యో భవతి । సురాపానాత్పూతో భవతి ।
స్వర్ణస్తేయాత్పూతో భవతి । బ్రహ్మహత్యాత్పూతో భవతి ।
కృత్యాకృత్యాత్పూతో భవతి । ఏవం విదిత్వా స్వేచ్ఛాచారపరో
భూయాదోంసత్యమితి ॥

**॥ ఇత్యుపనిషత్ ॥**

ఓం సహ నావవతు ॥ సహ నౌ భునక్తు ॥ సహ వీర్యం కరవావహై ॥
తేజస్వినావధీతమస్తు మా విద్విషావహై ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇత్యవధూతోపనిషత్సమాప్తః**